విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 27 మార్చి 2025

# పోలీసులకు అండగా నిలబడతాం
# అనంతపురం దళిత సంఘాలు

బుక్కరాయసముద్రం, మార్చి 26 (అనంత ప్రభ)
బుక్కరాయసముద్రం దళిత సీఐ కరుణాకర్ నుకూటమి పార్టీ నాయకులు అవమానపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
కాలర్ పట్టుకున్నటువంటి పెద్దమనిషిపై కేసులు ఎక్కడ నమోదు చేస్తారో అని ముందే జాగ్రత్త పడి ధర్నా చేశారు చట్టాన్నితప్పుదారి పట్టించిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.

బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో పోలీసులకే రక్షణ కరువైనది.

సిఐ కరుణాకర్ గారు బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్లో విధులకు హాజరైనప్పుడు నుండి అనునిత్యం సిఐ గారిని అవమాన పరుస్తున్న ఒకటి రెండు సామాజిక వర్గానికి చెందిన కొంతమంది నాయకులుగా చలామణి అవుతున్న వారిపైకేసులు నమోదు చేయాలి. అనంతపురం దళిత సంఘాల డిమాండ్.
దళిత ఉద్యోగుల జోలికి వస్తే తాట తీస్తాం.
పోలీసు అధికారుల కాలరు పట్టుకుని దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేసిన పెద్దమనిషి.
ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి ధర్నా చేపించిన మరికొందరు నాయకులు.
సింగనమల ఎస్సీ నియోజకవర్గమైనప్పటికీ పెత్తనం అంత మాదే ఉండాలని కొంతమంది దుర్మార్గపు ఆలోచన కలిగినటువంటి వారు దళిత ప్రజా ప్రతినిధి పై దళిత అధికారులపై అనునిత్యం కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారు.
నిన్నటి రోజున,/ 25/3/2025/ధర్నా చేసిన వారందరూ కూడా. అక్రమ ఇసుక. అక్రమ మట్టి. తరలిస్తూ.
భూ కబ్జాలు. ప్రజలను ప్రేరేపించే గ్యాంబ్లింగ్. మటక ఆడిస్తూ జీవనాధారం చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి సీఐ కరుణాకర్ గారు వారు చేస్తున్నటువంటి దందాలకు సహకరించలేదని ధర్నా చేసి ప్రజలను జిల్లా అధికారులను ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు.

మీరు ఎన్ని ధర్నాలు చేసినా కూడా దళిత ప్రజా ప్రతినిధి గాని ప్రభుత్వ అధికారులు కానీ మీరు చేసే దందాలకు ఎవరు సహకరించరు అనే విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి.
ధర్నా చేసిన వారిలో కొంతమంది రౌడీషీటర్లు కూడా పాల్గొన్నారు. అనే విషయం జిల్లా పోలీస్ అధికారులు కూడా పరిశీలించవలసిందిగా కోరుకుంటున్నాం.
బుక్కరాయసముద్రంలో డ్యూటీలు చేసి బదిలీ అయిన ఏ పోలీస్ అధికారిని అడిగినా కూడా ఈ ధర్నా చేసిన వారు ఎలాంటి వారు ఎంతటి దుర్మార్గానికి పాల్పడతారు ఇట్లే చెప్పేస్తారు.




దళిత ప్రజా ప్రతినిధి గెలిచినప్పుడు నుండి ఏదో రకంగా దళిత ప్రజా ప్రతినిధి పై విషం చిమ్ముతూ అనునిత్యం ఆధిపత్తి పోరుకోసమై పార్టీలోనే ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తూ పబ్బం కడుక్కుంటున్న నాయకుడు కూడా వీరే.
రెండు నెలల కిందట కురవ కులానికి చెందిన ఒక మహిళను కూడా చూడకుండా ఆగ స్థలానికి కబ్జా చేసి ఆ మహిళపైనే దాడి చేయడం కూడా జరిగినది. మీరు ఎంతటి దుర్మార్గులు వీటిని బట్టి తెలుస్తోంది.
బుక్కరాయసముద్రం మండలానికి అధికారులు రావాలంటే భయపడుతున్నటువంటి పరిస్థితి తలపిస్తున్నారు.

దళిత ప్రజా ప్రతినిధి పై దళిత ఉద్యోగులపై ఇప్పటికైనా మీరు వంకర బుద్ధి మానుకోకపోతే దళిత సంఘాలన్నీ కలిపి మీకు తగిన బుద్ధి చెబుతామని విషయం కూడా మీరు గమనించుకోవాలి.
వీలైతే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మీరు చేసిన దందాలు అక్రమాలు కూడా వెలుగులోకి తీసి పార్టీ కార్యాలయానికి పంపాల్సి వస్తది ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసలికొని.
ఖబర్దార్ అని హెచ్చరిస్తూ ఇదే మొదటిసారి కావాలి ఇదే లాస్ట్ సారి కావాలని చెప్పి మీకు హెచ్చరిస్తున్నాం అనంతపురం దళిత సంఘాలు .

## కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డిలిమిటేషన్ ను ఆపాలి




అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న డిలిమిటేషన్ కార్యక్రమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. డిలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ సీట్లు దక్షిణాది రాష్ట్రాలలో 29 పెరుగుతాయి ఉత్తరాది రాష్ట్రాలలో 129 సీట్లు పెరగడం జరుగుతుంది దీనివల్ల దక్షణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సంఖ్య తగ్గిపోతుందని పేర్కొన్నారు. డిలిమిటేషన్ కార్యక్రమాన్ని 25 ఏళ్ల పాటు వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే పార్లమెంట్లో చట్టాల రూపకల్పనలో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుంది.మన ఆమోదం లేకుండానే చట్టాల రూపొందితే మన ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని మండిపడ్డారు.సామాజిక న్యాయం దెబ్బతింటుందని ఉద్ఘటించారు.జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దేశ సమైక్య ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పని తెలిపారు. డిలిమిటేషన్ను దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న రాజకీయ దాడని తెలిపారు. ఆదిపత్యాన్ని అంగీకరించడమా? తిరుగుబాటు చేయడమా? ప్రగతిశీల రాష్ట్రాలకు ఇప్పుడు ఈ రెండు అవకాశాలున్నాయి మేము తిరుగుబాటును ఎంచుకున్నాం అని ఉద్ఘటించారు.దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న దక్షణాది రాష్ట్రాలపై కక్ష ఎందుకని నరేంద్ర మోడీని ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియ పై అన్ని పార్టీలతో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు గొడ్డలి పెట్టు వంటిదేనని జగదీష్ తేల్చి చెప్పారు.జనాభా తగ్గించినందుకు ఇస్తున్న బహుమానం ఇదేనా అని మండిపడ్డారు.పునరు విభజనపై ముందుకెళ్లే ముందు కేంద్రం దక్షిణాది రాష్ట్రాలతో అర్థవంతమైన చర్చలు జరపాలన్నారు. రాజ్యాంగ సూత్రాలు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పక్కనపెట్టి కేంద్రం రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతుందని ఆరోపించారు ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీ లిమిటేషన్ చేపడితే లోక్సభ సీట్లు ఉత్తరాది రాష్ట్రాలలో పెరిగి దక్షిణాది రాష్ట్రాలలో తగ్గుతాయి తద్వారా బిజెపి లాభపడుతుందని స్వీయ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి అధికారాన్ని చేసుకోవాలనేదే బిజెపి ఆలోచనని మండిపడ్డారు. ఈ డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలలో విచ్ఛిన్నకర ఉద్యమం వచ్చే అవకాశం ఉందని తెలిపారు భవిష్యత్తులో ఉత్తరాది రాష్ట్రాలకు ఒక దేశం ఉండే విధంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా కాకుండా ఐక్యతతో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని దానికోసం డిలిమిటేషన్ 25 ఏళ్ల పాటు ఆపాలని,ఆపకపోతే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శులు నారాయణస్వామి మల్లికార్జున కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప శ్రీరాములు రామకృష్ణ గోపాల్, కేశవరెడ్డి కార్యవర్గ సభ్యులు గోవిందు లింగమయ్య కత్తినారాయణస్వామి రమణ రాజేష్ నాగార్జున వీరభద్ర స్వామి రంగయ్య కుళ్లాయిస్వామి చిరంజీవి పెద్దయ్య వైఎల్ రామాంజనేయులు చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిస్తాం
## ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు సి లింగమయ్య

అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
బొమ్మగాని ధర్మబిక్షం ఆశయాలను కొనసాగించాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి. లింగమయ్య పేర్కొన్నారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, అఖిల భారత గీత పనివారల వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, గోపాల్, రాజేష్ గౌడ్ ఎ ఐ టి సి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సివిహరి కృష్ణ సి నాగప్ప లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితమంతా ప్రజల సేవకే అంకితం చేసిన ప్రజా మనిషి అని కొనియాడారు. సూర్యాపేట పట్టణంలో కల్లుగీత వృత్తిలో జీవనం సాగిస్తున్న ముత్తిలింగ లింగయ్య, గోపమ్మ దంపతులకు ఐదవ సంతానంగా 1922 ఫిబ్రవరి 15వ తేదీన ఆయన జన్మించారన్నారు. ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని తన 51 యొక్క సంవత్సరంలో రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్షణ అనుభవించారన్నారు. 1952, 1957, 1962 సంవత్సరంలో శాసన సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గం నుంచి




పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 1990,95 సంవత్సరంలో రెండు పర్యాయాలుగా ఎంపీగా పనిచేశారన్నారు. నేల మీద నడుస్తున్న ఆరడుగుల ఎర్రజెండా అని అని పోల్చడం ధర్మ బిక్షం పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి రఘు నగర అధ్యక్షులు కార్యదర్శిలు టిసి భూషణ వీరాంజి గొర్ల మేకల పెంపకదారుల సంఘం నగర నాయకులు సి రామాంజనేయులు కల్లుగీత పనివాళ్ల సంఘం నాయకులు శ్రీరాములు చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు లక్ష్మీనారాయణ నరసింహులు మల్లు శీన తదితరులు పాల్గొన్నారు.

## కష్ట సమయాల్లో సీఎంఆర్ఎఫ్ పేదల్ని ఆదుకుంటోంది
## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, మార్చి 26 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం కూటమి యమ్. యల్. ఏ పరిటాలా సునీతమ్మ ఆరోగ్య శ్రీ వర్తించక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో కనగానపల్లి మండలంలో 8మందికి 11లక్షల 63వేలు, చెన్నేకొత్తపల్లి మండలంలో ఒకరికి 15 వేలు, రామగిరి మండలంలో 7మందికి 10లక్షల 88వేల రూపాయలు చొప్పున 16మందికి 22లక్షల 66వేల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలియజేశారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో రాప్తాడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారన్నారు. పేదలకు



ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారి కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అయితే దరఖాస్తు చేసుకునే వారు నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. ఇప్పటికే వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. పేదల ఆరోగ్యం విషయంలో సీఎం చంద్రబాబు డబ్బు చూడటం లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బంది ఉన్నా.. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు...

## జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో
## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





యాడికి, మార్చి 26 (అనంత ప్రభ)
పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా ఉపవాసముంటున్న ముస్లిం సోదరులకు యాడికి మండల కేంద్రంలోని స్థానిక జామియా మసీదు నందు జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా ఉంటూ అల్లా మార్గంలో రంజాన్ మాసం జరుపుకొనే ముస్లిం సోదరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు, రంజాన్ మాసంలో కఠిన ఉపవాసముంటున్న ముస్లిం సోదరుల కోరికలు ఫలించాలన్నారు, కులమతాలకు అతీతంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ప్రార్థనలు చేయాలని ముస్లిం పెద్దలను కోరడం జరిగిందన్నారు, ఈ విందులో పాల్గొన్న సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శులు పప్పు వెంకటేష్, మధుఅచారి, గుండ్లశివ, అల్లా ఓబయ్య, బాబు, శివకుమార్, సోమరాజేష్, నాగభూషణ్, మణి మరియు జనసైనికులు పాల్గొన్నారు

## 1వ డివిజన్ మహాత్మాగాంధీ కాలనీ (ఎర్రనేల కొట్టాలు) లో
## ఇంటింటి సందర్శన కార్యక్రమం

అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)
అనంతపురం ఒకటావా డివిజన్ (ఎర్రనెల కొట్టాలా )నందు కూటమి శాసన సభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారి ఆదేశామేరకు ఎర్రనేల కొట్టాలు లో ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి కే. వై. సి. సేకరించి మరియు ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తూ, ప్రజా సమస్యలను సేకరించి ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కారిస్తామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కొత్త రేషన్ కార్డులు, కొత్త ఫించన్లు, ఇంటి నివాస స్థలాలు ఎక్కువ మంది విన్నవించారు. ఇంటింటి కి తిరుగుతూ ప్రజా సమస్యలను అడుగుచున్నందులకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తల కు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ



కార్పొరేటర్ చంద్రమౌళి, సీనియర్ టిడిపి నాయకులు దాసరి రాము,గుడిపూటి శ్రీనివాసులు, స్టోర్ డీలర్ చాంద్ భాషా, వైకుంతం రమణ, జనార్ధన రెడ్డి,మైనారిటీ నాయకులు ఇమ్రాన్, పెయింటర్ వెంకటేష్, డైమండ్ రఫీ,బోయ నగేష్, చిన్నా(నాగరాజు), చిన్నీ, మునీర్ చికెన్,ముబారక్, మాలిక్, హర్షద్,దుమ్మా, లక్ష్మణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ



యాడికి, మార్చి 26 (అనంత ప్రభ)

నేడు యాడికి మండలంలోని కుందనకోట, చింతలాయపల్లె గ్రామాల రైతులతో గుంతకల్ రెవిన్యూ డివిజనల్ అధికారి పంపుడు స్టోరేజీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 10 గంటలకు కుందనకోట గ్రామంలోని రచ్చ కట్ట వద్ద మరియు 11: 30 నిమిషాలకు చింతలాయపల్లి గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ సమీపంలో పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టుపై రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని, కావున రైతులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు

## సోమందేపల్లి వద్ద తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని అడ్డుకున్న పోలీసులు



రామగిరి, మార్చి26 (అనంత ప్రభ)

రామగిరి మండలం లోని ఎంపీడీవో కార్యాలయం సమీపం లో వైసిపి టిడిపి కార్యకర్తలు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంఘటన స్థలానికి బయలుదేరిన రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోమందేపల్లి క్రాస్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. రామగిరిలో మండలంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల ఇరు వర్గాల మధ్య పరస్పర దాడిలో రాడ్లు, కర్రలతో దాడి చేసుకున్న ఇరు వర్గాలను చెదరగొట్టి వైసీపీ నేతల వాహనాలను ను రామగిరి పీఎస్‌కు తరలించారు.

## 29 న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



కూడేరు, మార్చి 26 (అనంత ప్రభ)

కూడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సభ్యులకు తెలియజేయడమేమనగా మన సంఘం యొక్క సర్వసభ్య సమావేశం 29-03- 2025 వ తేదీన ఉదయం 10 గంటలకు సంఘం ఆఫీస్ భవనం నందు నిర్వహించబడునని సంఘం పర్సన్- ఇన్-చార్జి శ్రీ కె బాలాజీ మరియు సీఈవో శ్రీ వై.రామాంజనేయులు తెలియజేసి ఉన్నారు. ఈ సమావేశము చాలా ప్రాముఖ్యత కలిగినటువంటి సమావేశమని తెలియజేశారు. ఎందుకనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం 1964 నకు చట్ట సవరణ చేసి ఉన్నారు. దీనిని అనుసరించి సంఘం యొక్క బైలాకు చట్ట సవరణ చేయవలసి ఉన్నది. కనుక సంఘంలోని సభ్యులందరూ తప్పక హాజరు కావాలని

## ఎంఆర్పిఎస్ నాయకుడు బానుప్రకాష్ ను పరామర్శించిన విహెచ్పిఎస్ ఓ.పెద్దన్న



కూడేరు, మార్చి 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం జల్లిపల్లి గ్రామ నివాసుడు ఎమ్మార్పీఎస్ భాను ప్రకాష్ మాదిగ అనారోగ్యానికి గురై అనంతపురం జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని పరామర్శిస్తున్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు, ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు,స్థానిక నాయకులు సురేంద్ర, నగేష్, రాజు, తదితరులు పరామర్శించారు.

## అప్పుల బాధ తాళలేక దళిత రైతు ఆత్మహత్య



కూడేరు, మార్చి26 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామంలో దళిత రైతు జర్రిపోతుల నారాయణప్ప అప్పుల బాధ తాళలేక బుధవారం రోజున ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు.

## ఏ ఎస్ ఐ చితంబరయ్య మానవత దృక్పథం



శింగనమల, మార్చి 26 (అనంత ప్రభ)

మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ చితంబరయ్య మానవతా దృక్పథంతో వేసవి కాలంలో పక్షులకు ధాన్యం గింజలు నీరు సదుపాయం కల్పిస్తున్నారు

ఈ సందర్భంగా సింగనమల ఏఎస్ఐ చితంబరయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న జాతులలో పక్షులు మొదటి స్థానంలో ఉన్నాయని వాటిని కాపాడుకోవడం ప్రకృతికి ఎంతో అందమని అన్నారు

అలానే ఊరు పిచ్చుకలు పక్షులు 90 శాతం వరకు అంతరించిపోయాయని వాటిని కాపాడుకోవడం ఎంతో మంచిదని తెలిపారు అలాగే రైతులు సాగు చేస్తున్న పంట పొలాలలో క్రిమి కీటకాలు లేకుండా చేసి పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు

ఈ వేసవికాలంలో పక్షులకు నీరు ఆహారం లాంటివి దొరకవు కాబట్టి వాటికి మనమే దానం గింజలు లాంటిది చెట్లకు ఒక చిన్న గిన్నెలో నీరు ఒకవైపు ధాన్యం ఒకవైపు ఉంచితే మనం వాటికి దాహం ఆకలి తీర్చిన వాళ్ళం అవుతామని తెలిపారు

అలానే పక్షి జాతులు అభివృద్ధి చెందడానికి తోడ్పడిన వాళ్ళము అవుతామని అన్నారు.

## 28వ వార్డు లో నీటి సమస్య తీర్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం, మార్చి 26 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణం, 28వ వార్డు %ూ%4 కాలనీలో రెండు నెలలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు బోరు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత ఉండకూడదని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇక్కడ నీటి సమస్య తీవ్రంగా మారింది. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలనే లక్ష్యంతో మంత్రిగారి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపడుతూ 28వ వార్డు %ూ%4 కాలనీ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ బోరు ఏర్పాటు చేయబడిందని హరీశ్ బాబు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమే, భవిష్యత్తులో దీర్ఘకాలిక పరిష్కారానికి మరిన్ని ప్రణాళికలు రూపొందించేందుకు కృషి చేస్తున్నాం, అని అన్నారు. ప్రాంత ప్రజలు వారి నీటి సమస్యను పరిష్కరించి బోర్ వేసి నీటి సదుపాయం కల్పిస్తున్న, ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ యాదవ్ గారికి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాంతాలలో నీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని హరీశ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజ్ ప్రకాష్, చిలకల సుధాకర్, వన్ను శ్రీరాములు, బీజేపీ పూలకుంట మహేష్, రిపన శ్రీరాములు, పవన్ కుమార్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగమణి, సరస్వతి, నరసింహులు, ఆదిరెడ్డి, రవ-సేష్, తదితరులు పాల్గొన్నారు

## ఉపాది హామీలో జరిగిన అక్రమాలపై రికవరీ ఎక్కడ



కూడేరు, మార్చి 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఉపాధి హామీ పనులను అత్యుత్సాహంతో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఏకమై రాజకీయ పార్టీలను భుజాన వేసుకుని ఉపాధి హామీ పనుల లలో అవినీతి అక్రమాలకు తెర లేపడంలతో అప్పట్లో మండల వ్యాప్తంగా చర్చనియాంసమైనా విషయం తెలిసింది. దానితో మండల వ్యాప్తంగా జరిగిన ఉపాధి హామీ పనులపై నిగ్గు తేల్చడానికి ప్రభుత్వం ప్రత్యేక సోషల్ ఆడిట్ బృందాన్ని ఏర్పాటు చేసింది. 2022-23 సంవత్సరం మరియు 2023-2024 సంవత్సరం ఆఖరికి సామాజిక తనిఖీ బృందం రానే వచ్చింది.దాంతో మండల వ్యాప్తంగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఉపాధి హామీ పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చిరు. ఉపాధి హామీ పనులుల్లో అక్రమాలు అలవాటు పడ్డ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో 2022-23 సంవత్సరంలో అక్రమాలకు చోటు చేసుకున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులను ఫీల్డ్ అసిస్టెంట్ల, టెక్నికల్ అసిస్టెంట్లు సహా ఉపాధి హామీ సిబ్బందిని కలుపుకొని 19 జులై 24న ఉపాధి హామీ పనుల అక్రమాలపై ప్రజల సమక్షంలో నిగ్గు తేల్చి బహిర్గితం చేశారు. దానితో 2022- 2023 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులలో దాదాపు 3.5000 రూపాయలను ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు అవినీతి అక్రమాల మూటను నెత్తిన కట్టుకున్నట్లు అధికారులు గుర్తించారు. 2023-24 సంవత్సరం 19 జూలై 24న సోషల్ ఆడిట్లో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు దాదాపుగా 12,00000 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు అక్రమాలకు పాల్పడినట్లు తేట తేలమైంది. దాంతో కూడేరు మండలం ఎన్ ఆర్ జి ఎస్ లో సుదీర్ఘ కాలం పాటు 10 సంవత్సరాల పైబడి ఒకే చోట విధులు నిర్వహిస్తున్నాడంతో స్థానభ్రంశం (బదిలీ) లేక టెక్నికల్ అసిస్టెంట్లు చేతివాటం ప్రదర్శిస్తూ అవినీతి అక్రమాలకు ఆనవాయితీగా మారింది. రెండు సంవత్సరాలుగా సోషల్ ఆడిట్లో బయటపడ్డ దాదాపు 15 లక్షల రూపాయలు సొమ్మును రికవరీ చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఉపాధి హామీ సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్లను బదిలీ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్ల చేతివటంతో దుర్వినియోగమైన 15 లక్షల రూపాయలను రికవరీ చేయాలని లేనిపక్షంలో వారిపై క్రిమినల్ చర్యల కు ఉపక్రమించాలని మండల ప్రజలు వాపోతున్నారు.

## ఎంపీపీ ఎన్నికలో పాల్గొనేందుకు మాకు రక్షణ కల్పించండి



రామగిరి, మార్చి 26 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం రాప్తాడు నియోజకవర్గంలో తెదేపా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నమ్మి ప్రజల అధికారాన్ని ఇస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక , పోతున్న గౌరవాన్ని నిలబెట్టుకోలేక ప్రజాదరణ కోల్పోవడంతో, ప్రజలలో వైసిపి నాయకులపై వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసిపి నాయకులపై దాడులకు పాల్పడడం చాలా దుర్మార్గమైన చర్యగా ప్రజలు భావిస్తున్నారని తెదేపా ఎలాగైనా స్థానిక సంస్థల్లో నెగ్గాలని పరోక్షంగా ప్రజాస్వామ్యాన్ని తన చేతుల్లోకి తీసుకోవాలని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా దొడ్డిదారిన గెలవాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నేడు వైసీపీ నాయకులపై చేస్తున్న దాడులకు ఇదొక ప్రత్యేక ఉదాహరణ అని అందులో భాగంగానే ఒక మాజీ ఎమ్మెల్యే వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త అనేది కూడా చూడకుండా సోమందేపల్లి వద్ద పోలీసులు ఒక మాజీ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్యగా కూటమి , ఓటమికి ఇది ఒక ప్రత్యేక నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. రామగిరి మండలం ఎంపీడీవో కార్యాలయం సమీపాన వైసిపి టిడిపి కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న సందర్భంలో ఒక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్తను అడ్డుకోవడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలో కూర్చున్న తర్వాత ఎంపీటీసీ సభ్యులు మమ్మల్ని ఎవరూ ఇబ్బంది పెట్టలేదు. మా ఇళ్ల వద్దే ఉన్నాం అంటున్న దాంట్లోనే తెదేపా చేస్తున్న దాడులపై ప్రజలు ప్రత్యక్షంగా ప్రశాంతంగాను కోరుకుంటున్నారని ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా రక్షణ కల్పించాలని రామగిరి మండలం ఎంపీటీసీ సభ్యులు సత్యసాయి జిల్లా ఎస్పీని వేడుకున్నారు. ఈనెల 27న రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఎంపీపీ ఎన్నిక ప్రక్రియలో పాల్గొనేందుకు మాకు రక్షణ కల్పించండిని మమ్మల్ని ఎవరు భయపెట్టలేదని మనస్ఫూర్తిగా ఎన్నికల్లో పాల్గొంటున్నామని మాకు ఎలాంటి అపాయం కలగకుండా రక్షణ కల్పించండిని కోరడంలోనే అర్థం ఉందని అందుకనే 27న జరిగే ఎన్నికల్లో బందోబస్తు ఏర్పాటు చేసి తాము ఎన్నిక ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని పోలేపల్లి ఎంపీటీసీ సభ్యులు ఎనుముల సుజాత, కుంటిమద్ది ఎంపీటీసీ సభ్యురాలు సాయిలీల, పేరూరు ఎంపీటీసీ సభ్యురాలు భారతి, ఎంసీ పల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఆదిలక్ష్మి కోరుతున్నారు

## పదవ తరగతి ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది గైర్హాజరు



కూడేరు, మార్చి 26 (అనంతప్రభ )

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీవిపి పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలలో బుధవారం జరిగిన ఫిజిక్స్ పరీక్షకు ఐదు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులకు గాను 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు,ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, కేజీ విపి పరీక్షా కేంద్రంలో 106 మంది విద్యార్థులకు గాను,104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు, మండల విద్యాధికారి,2 సాయి కృష్ణ రెండు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించినట్లు తెలిపారు, ఎండ వేడిమి దృశ్య విద్యార్థుల కోసం చల్లని తాగునీరు ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఏర్పాటు చేసినట్లు , మెడికల్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, రెండు పరీక్ష కేంద్రాలలో సిఐ రాజు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.


## పార్టీ "ఎన్ ఆర్ ఐ కో- ఆర్డినేటర్ " గా ఆలూరు సాంబశివారెడ్డి నియామకం



శింగనమల, మార్చి 26 (అనంత ప్రభ)

వైసీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ " ఎన్. ఆర్ ఐ కో-ఆర్డినేటర్" గా మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిని నియమించడం జరిగింది.తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆలూరు సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.

## సీఐ కరుణాకర్ గారి బదిలీని ఆపాలి



బుక్కరాయ సముద్రం, మార్చి 26 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం కేంద్రలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సీఐ గా పని చేస్తున్న కరుణాకర్ గారి బదిలీని ఆపాలని, సింగనమల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన టుమెంట్ కమిటీని రద్దు చేయాలని ఈరోజు అనంతపురం నగరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం అనంతపురం అడిషనల్ ఎస్పీ గారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితతో పనిచేస్తున్న సీఐ కరుణాకర్ గారిని ఏ ఆర్ కు బదిలీ చేయడం అన్యాయమని అన్నారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో మట్కా,జూదము ఇతర చట్ట వ్యతిరేక పనులను అరికట్టినందుకు సీఐ కరుణాకర్ గారిపై కక్ష సాధింపు పాల్పడి సిఐ కరుణాకర్ పై లేనిపోని ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. సిఐ కరుణాకర్ గారి పై బదిలీని తక్షణమే ఆపి పోస్టింగ్ ఇవ్వాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు,అంతపురం నగర బందుకు కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు....

## నేను ఎక్కడ ఉన్నా కళ్యాణదుర్గం ప్రజలపైనే మనసు



కళ్యాణదుర్గం, మార్చి 26 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గంలో తన కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ఇఫ్తార్ విందులి ఏర్పాటు చేయగా.. శాసనసభ వ్యవహారాల కమిటీలో సభ్యుడుగా నియమితులు కావడంతో విజయవాడలో జరుగుతున్న సమావేశానికి హాజరయ్యారు.. అయినప్పటికీ ఇక్కడ ఇఫ్తార్ విందు ఏర్పాట్ల దగ్గర నించి ముస్లిం సోదరులు రోజా వదలడం, ప్రార్థనలు చేయడం భోజనాలు చేయడం వరకు ప్రతిదీ ఆన్లైన్లో వీక్షిస్తున్న మన శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు.. తను ఎక్కడ ఉన్న ఇక్కడి ప్రజల కోసమే పరితపిస్తుడటం చూస్తుంటే ఆయనకు కళ్యాణదుర్గం నియోజకవర్గం పట్ల ఇక్కడి ప్రజల పట్ల ఉన్న ఆప్యాయత అర్థం అవుతోంది..

## వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఎం.శివశంకర్ నాయక్,సాకే శైలజానాథ్,మేయర్ వసీం



అనంతపురం, మార్చి 26 (అనంత ప్రభ)

అనంతపురం మునిసిపల్ చైర్మన్ వాసిమ్ ఈరోజు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నీ విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.శివశంకర్ నాయక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి మరియు అనంతపురం జిల్లాకు చెందిన సాకే శైలజానాథ్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు అనంతపురం మేయర్ వసీం మరియు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు అనంతరం వారు జగన్మోహన్ రెడ్డి గారికి జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు వారితో మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరొకసారి అధికారం లోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ అపద్ధపు హామీలను ఎండగట్టాలని వారు సూచించారు

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరణ




ఉరవకొండ, మార్చి 26 (అనంతప్రభ)
అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభ తిరుపతిలో మే 15 నుంచి 18 వరకు జరుగుతాయని సంఘ రాష్ట్ర ఆర్గ-నైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొట్రేష్ తెలిపారు. జాతీయ మహాసభల లోగోను బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశ నలుమూలల నుంచి ఏఐవైఎఫ్ ప్రతినిధులతోపాటు జాతీయ నాయకత్వం పాల్గొంటుందని పేర్కొన్నారు. యువతను చైతన్యపరచడం, యువతలో సామాజిక స్పృహను పెంచడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను వారు తప్పుబట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన నిరుద్యోగ భృతి, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల లో జాప్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ మాజీ కార్యదర్శి రామాంజనేయులు, సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, సుల్తాన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్ బాబు, కోశాధికారి వేణు, పందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగాడి సింధు భార్గవి నవోదయ పాఠశాలప్రవేశ అర్హత



ఉరవకొండ, మార్చి 26 (అనంతప్రభ)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాల్తూరు గ్రామంలో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భాస్కర్ కూతురు సింగాడి భార్గవి నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించింది.. ఈ అమ్మాయి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ,ఉరవకొండలో ఐదో తరగతి చదువుతుంది. 4వ తరగతి నుంచి 5వ తరగతి వరకు రెండు సంవత్సరాలు ఉదయం 1గంట,సాయంత్రం 2గం. మాత్రమే నిస్వార్థ నవోదయ కోచింగ్ సెంటర్ నుండి శిక్షణ పొందారు.
ఈ అమ్మాయి నవోదయ కు ఎన్నిక కావడం గర్వకారణంగా కోచింగ్ నిర్వాహకులు తాటికొండ వెంకట్ తెలిపారు.

## నేడే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ముఖద్వారం ప్రారంభోత్సవం చేయనున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు, మార్చి26 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండలం పరిధిలోని పంపనూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నూతన ముఖద్వారాన్ని 27-03-2025 గురువారం సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానపు ముఖ ద్వారం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం నిర్వహిస్తారు.కావున ఈ కార్యక్రమానికి పంపనూరు మరియు పంపనూరు తాండ గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు, భక్తులు, దాతలు మరియు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవ సమితి సభ్యులు , కార్తికేయ గోశాల సభ్యులు , ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది సాయంత్రం 4 గంటలకు ముఖద్వారం వద్దకు విచ్చేసి పై పూజా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమానికి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అందరూ పాల్గొనవాల్సినదిగా కొరడమైనది .

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉరవకొండ, మార్చి 26 (అనంతప్రభ)
సిపిఐ పార్టీ అనుబంధ యువజన సంఘం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండ లోని గవి మఠం దేవాలయంలో ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వతంత్ర సమ-రయోధులు దేశభక్తులు అయిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని పు-రస్కరించుకొని ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ భక్తులకు ఘనంగా నివాళు లర్పించారు.
అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య సేవలను అందించారు. జిఆర్ బిఎస్, బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొట్రేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఫాస్ట్ ఫుడ్ జింక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల చిన్న పెద్ద తేడాలు లేకుండా గుండె సంబంధిత వ్యాధులు సంభవిస్తున్నాయని దీనివల్ల చిన్న వయసులోనే అనేకమంది మృత్యువాత కూడా పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో వైద్యం ఖరీదైందని దీనివల్ల పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నా వేలాది రూపాయలు డబ్బులు ఖర్చు అవుతున్నాయని. చాలామంది పేదలు డబ్బులు లేక వైద్య పరీక్షలు కూడా చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అలాంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్న ఉద్దేశంతోనే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉరవకొండ తో పాటు మరిన్ని ప్రాంతాలలో కూడా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఉరవకొండలో నిర్వహించిన వైద్య శిబిరంలో 100 మంది కి పైగా రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి డాక్టర్లు రామ్ కుమార్, రాజశేఖర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మురళి, జిల్లా సమితి సభ్యులు నాగయ్య, ఉరవకొండ కార్యదర్శి నవీన్ బాబు, కోశాధికారి వేణు, పందు సతీష్, సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ మాజీ కార్యదర్శి కాసుల రామాంజనేయులు, సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, పాల్గొన్నారు.




## శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయం నందు టెంకాయలు అంగడి పూజా సామాగ్రి, సప్లయర్ సామాన్లు వేలం పాట



కూడేరు, మార్చి 26 (అనంతప్రభ)
కూడేరు మండలం, స్థానిక మండల కేంద్రంలో మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయము నందు బుధవారం దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వన్నూరుస్వామి ఆధ్వర్యంలో టెంకాయలు పూజ సామాగ్రి విక్రయించు కొను హక్కుకు గాను జరిగిన బహిరంగ వేలం నందు అనంతపురం నకు చెందినవై.లక్ష్మీ నరసమ్మ హెచ్చు పాటదారుగా 2,90,000 రూపాయలకు బహిరంగ వేలం పాటలు దక్కించుకున్నారు, అలాగే దేవాలయం నందు శుభకార్యములకు సప్లైయిర్స్ సామానులు ఇచ్చు కొను హక్కుకుగాను కోడేరు గ్రామానికి చెందిన ఎన్ మల్లికార్జున 1,85000 రూపాయలకుహెచ్చు పాటగా పాడుకొన్నారు, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు కార్యనిర్వాహణ అధికారి రమేష్ బాబు, సాయి, ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశాంతికి భంగం కలిగినప్పుడు ఇవ్వాల్సిన ఉత్తర్వులు

ఉరవకొండ, మార్చి 26 (అనంతప్రభ)
ప్రజాశాంతికి భంగం కలుగు సమయాల్లో, ప్రజలకు ప్రాణహానికలుగు సమయాల్లో, ప్రజారోగ్యం చెడిపోయే సమయాల్లో అత్యవసర న్యూసెన్స్ కేసుల్లో జిల్లా మెజిస్ట్రేట్ గాని, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ గాని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అనుమతి పొందిన ఏ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్గాని అటువంటి నేరాలను తాత్కాలికంగా ఆపు చేయుటకు గాను ఈ సెక్షన్ కింద వ్రాతపూర్వకమైన ఉత్తర్వులు ఇవ్వవచ్చు.

ఈ సెక్షన్ లోని ఉత్తర్వులు ప్రత్యేకించి ఒక వ్యక్తికి లేక వ్యక్తులకు అందజేయుటకు వీలు లేనప్పుడు ఆ ఉత్త-ర్వులు ఆ వ్యక్తులు నివసించు ప్రదేశాల్లో బహిరంగంగా ప్రకటించిన యెడల ఆ ఉత్తర్వులు అందరికీ అందినట్లుగా భావించాలి.

ఈ సెక్షన్ కింద ఇచ్చినటువంటి ఉత్తర్వులను వారంతట వారే గాని లేక ఎవరైనా పిటిషన్ దాఖలు చేసుకున్న ఎడల రద్దు పరచవచ్చును. ఈ సెక్షన్ కింద చేయబడినటువంటి ఉత్తర్వులు రెండు నెలలకు మించి అమలులో ఉండరాదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అవ-సరమని తోచిన యెడల మెజిస్ట్రేట్ చేసిన ఉత్తర్వులు ముగియు తేదీ నుండి మరొక ఆరు నెలల కాలం పొడిగించవచ్చును. ఎవరైనా ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసుకున్న ఎడల ఆ వ్యక్తి విన్నవించుకొనుటకు మెజిస్ట్రేట్ తగిన అవకాశం ఇవ్వవలెను. అట్టి అవకాశం ఇవ్వకుండా రద్దు పరిచిన యెడల అందుకు కారణాలు తెలపాలి.

న్యూసెన్స్ కేసుల నుండి ప్రమాదాలను తప్పించుటకు గాను తాత్కాలిక ఉత్తర్వులను ఇచ్చుటకు గాను ఈ సెక్షన్ ఉపయోగపడును. అత్యవసరంగా, అతివేగంగా తగు చర్యలు తీసుకుని గాను ఈ సెక్షన్ ప్రకారం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారికి అధికారాలు కలవు.
సెక్షన్ 144 (1) సి ర్ పి సి ప్రకారం ఉత్తర్వులు ఇచ్చేటప్పుడు ఈ క్రింది విషయాలు పరిశీలించాలి.
1) ప్రజాశాంతికి భంగం కలగకుండా కాపాడుటలోనూ, ప్రజా మనుగడకు ముప్పు వాటిల్లకుండా కాపాడుటలోనూ సదరు అధికారాలను ఉపయోగించాలి.
2) ప్రజాభి ప్రాయామనకు, ప్రైవేట్ హక్కులకు మధ్య అభిప్రాయ బేధము కలిగిన ఎడల ప్రైవేట్ హక్కులకు తాత్కాలికంగా తప్పించవలెను.
3) ఈ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకొను నప్పుడు ఆస్తులు హక్కులు సివిల్ వ్యవహారాలను విషయాలను బహిర్గతం చేయవలసిన అవసరం లేదు.
4) సివిల్ కోర్టులు నిర్ణయించిన గాని, జ్యూడిషియల్ గా నిర్ణయం ప్రకటించిన గాని, ఈ సెక్షన్ ప్రకారం చర్యలను కొనసాగించవచ్చు. కానీ జ్యుడీషియల్ గా చర్యలను కొనసాగించరాదు.
ఈ సెక్షన్ ప్రకారం ఉత్తర్వులు ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సిఆర్పిసి ప్రకారం ఎగ్జిక్యూటివ్ అధికారాలను మాత్రమే ఉపయోగించాలి. కానీ జ్యుడీషియల్ చర్యలను కొనసాగించరాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇట్టి ఉత్తర్వులను ఇవ్వరాదు.
ఈ సెక్షన్ ప్రకారం పోలీసు వారి అభ్యర్థన మేరకు గానీ అతిగా ప్రవర్తించు పార్టీ కోరిక మేరకు గానీ, మెజిస్ట్రేట్ స్వయంకృతంగా గాని ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

ఎప్పుడు జారీ చేస్తారు?
సెక్షన్ 144 (2) సి ఆర్ పి సి ప్రకారం చర్యలు తీసుకునే ముందు
1) ప్రజలకు హాని కలుగును అని లేక ప్రజాశాంతికి మనవుడకు భంగం వాటిల్లునని లేక దొమ్మి జరుగునని లేక కొట్లాట జరుగుటకు తగిన పరిస్థితులు కలవని వాటిని అత్యవసరముగా వేగముగా నివారించవలెనని తాను నిర్ణయించుకున్నప్పుడు( అప్పుడు అత్యవసర పరిస్థితులు ఆగు పించవలెను )
2) అట్టి ఉత్తర్వుల వలన అడ్డంకులు గాని, ప్రజలకు హామీ లేక ప్రజాశాంతికి భంగం లేక దమ్మొ లేక కొట్లాటలు జరగకుండా కాపాడునని మెజిస్ట్రేట్ తప్పక భావించవలెను. ఆస్తిని పరిరక్షించు నిమిత్తం మెజిస్ట్రేట్ ఈ సెక్షన్ ఉపయోగించరాదు. ప్రజలకు హాని కలుగజేయు విషయంలోనూ, ప్రజా రక్షణ విషయంలోనూ ఉపయోగపడునని భావించినప్పుడు మాత్రమే మెజిస్ట్రేట్ ఇట్టి ఉత్తర్వులను జారీ చేయవలెను.
భూమి తగాదాల్లో ఒక పార్టీకి పూర్తి హక్కులు ఉన్న యెడల ఈ సెక్షన్ ప్రకారం ఉత్తర్వులు ఇవ్వవచ్చును







## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం



మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి
మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి
బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం
నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి
బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...
బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**


కావాల్సిన పదార్థాలు
1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

AP 4PG 27 03 2025 THURSDAY qxp_Layout 1 27-03-2025 12:13 AM Page 4



# యంగ్ బ్యూటీలకు కాజల్ అగర్వాల్ ఛాలెంజ్.. లేట్ వయస్సులోనూ ఇలా



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తెలుగు ప్రేక్షకులను ఎంతలా అలరించిందో తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల పాటు చలన చిత్ర పరిశ్రమలో యాక్టివ్ గా కనిపిస్తోంది. వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే వస్తోంది. 'లక్ష్మి కళ్యాణం', 'చందమామ' వంటి చిత్రాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రాలతోనే ఆడియెన్స్ నుంచి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. తన టాలెంట్ తో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. కాజల్ అగర్వాల్ ముంబైలో పుట్టి పెరిగినప్పటికీ టాలీవుడ్ చిత్రాలతోనే మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మహారాష్ట్రలోని బాంబే పట్టణంలో ఈ బ్యూటీ 1985 జూన్ 19న జన్మించింది. వాళ్ల తండ్రి విజయ్ అగర్వాల్ బిజినెస్ మ్యాన్ కావడం విశేషం. ఇక కాజల్ అగర్వాల్ కు తన పోలికలతోనే ఉన్న చెల్లి నిషా అగర్వాల్ కూడా ఉన్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె కూడా తెలుగులో పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

ఇదిలా ఉంటే.. కాజల్ అగర్వాల్ టాలీవుడ్ లోనే కాదు సౌత్ లోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగిన సంగతి తెలిసిందే. ఆమె నటనకు దక్షిణాది ఆడియెన్స్ ఎంతో ఫిదా అయ్యారు. టాలీవుడ్ లోని స్టార్ హీరోలు ప్రభాస్, అల్లు అర్జున్, రామ్ చరణ్, రవితేజ, రానా దగ్గుబాటి... మెగా స్టార్ చిరంజీవితోనూ కూడా నటించే ఛాన్స్ దక్కించుకుంది. బడా హీరోలకు ధీటుగా నటించి మెప్పించింది. తెలుగులోనే కాకుండా కోలీవుడ్, బాలీవుడ్ లో వరుసగా సినిమాలు చేస్తూ అలరిస్తోంది. అయితే, కాజల్ అగర్వాల్ వరుస సినిమాలతో ఓవైపు ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. తన ఫ్యాన్స్ కు ఎప్పుడూ టచ్ లోనే ఉంటూ తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే స్టన్నింగ్ లుక్ లో మెరుస్తూ మైండ్ బ్లాక్ చేస్తోంది. లేట్ వయస్సుల్లోనూ ఈ హీరోయిన్ గ్లామర్ మెరుపులు మెరిపిస్తోంది. కాగా తాజాగా తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంది. కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ ఫొటోషూట్ తో ఆకట్టుకుంటోంది. బాడీ టైట్ ఫిట్ డ్రెస్ లో గ్లామర్ ను వెదజల్లింది. యంగ్ లుక్ తో స్లిమ్ ఫిట్ అందంతో మైమరిపించింది. అయితే కాజల్ అగర్వాల్ నాలుగు పదుల వయస్సులోనూ ఇంత బ్యూటీఫుల్ లుక్ లో మెరుస్తుండటంతో అభిమానులు పొగడ్తలతో ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇక తన లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను లైక్స్, కామెంట్లతో నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు.

అయితే, కాజల్ అగర్వాల్ 2020లోనే తన స్నేహితుడైన గౌతమ్ కిచ్లును పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కొడుకు నీల్ కిచ్లుకు జన్మనిచ్చి తల్లిగా ప్రమోషన్ పొందింది. కాగా, తన పెళ్లి, ప్రెగ్నెసి తర్వాత కాజల్ రూపసౌందర్యం కాస్తా మారిపోయింది. దీంతో కాజల్ మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి వచ్చింది. అయితే ప్రస్తుతం తన లేటెస్ట్ ఫొటోషూట్ తో వింటేజ్ లుక్ లో మెరియడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆమె గ్లామర్ మెరుపులకు ఫిదా అవుతున్నారు. ఇక కాజల్ అగర్వాల్ చివరిగా 'ఇండియన్ 2' చిత్రంతో అలరించింది. ప్రస్తుతం 'సికందర్', మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు ఇండియన్ 3, ది ఇండియా స్టోరీ వంటి చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది



# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గురలో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మాములు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఎదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పోగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్థం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్ముగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్ముగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com